జమ్ముకాశ్మీర్‌లో బలవంతపు భూసేకరణ ఆపాలి

- ప్రభుత్వ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలి
- జంతర్ మంతర్ వద్ద ఎఐకెఎస్ ధర్నా
- సీతారాం ఏచూరి సంఘీభావం

ధర్నాలో అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి, తరిగామి, వెంకట్ తదితరులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జమ్ము కాశ్మీర్‌లో బలవంతపు భూసేకరణ ఆపాలని, అక్టోబరు-2020 నాటి ప్రభుత్వ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఐకెఎస్, జెకెకెటి ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. బుల్‌డోజర్‌ను ఉపయోగించి బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జమ్ము కాశ్మీర్‌లో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా శుక్రవారం నాడు జంతర్ మంతర్ వద్ద ఎఐకెఎస్, జమ్ము, కాశ్మీర్ కిసాన్ తెహ్రీక్ (జెకెకెటి) ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ ఆందోళనకు కేంద్ర కమిటీ సభ్యులు యూసఫ్ తరిగామి, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, ఐద్వా ఢిల్లీ అధ్యక్షులు మైమూనా మొల్లా, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్, జెఎన్ యుఎస్ యు అధ్యక్షులు ఐషీ ఘోష్ సంఘీభావం తెలిపారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. ఎన్నో తరాలు అలాంటి భూముల్లోనే ఉంటూ వాటిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఈ నివాసాలను క్రమబద్ధీకరించాలని, ఈ రైతుల భూమి హక్కులను పరిపాలన విభాగం రక్షించాలని డిమాండ్ చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ బుల్డోజర్లను ఉపయోగించి ఎటువంటి పరిహారం చెల్లించకుండా పేద ప్రజలను భూమి నుండి ఖాళీ చేయిస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిపై 30 ఏళ్లకు పైగా నిరంతరాయంగా ఆధీనంలో ఉన్నవారు క్రమబద్ధీకరణకు హక్కులు పొందవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణదారుల హక్కులను గుర్తిస్తూ 1924 నుండి ఇప్పటి వరకు అనేక ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు ఉన్నాయని తెలిపారు.

ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్, జెకెకెటి ప్రధాన కార్యదర్శి జహూర్ అహ్మద్ మాట్లాడుతూ.. ముందున్న అన్ని భూచట్టాలను రద్దు చేసి, జమ్ము కాశ్మీర్ వెలుపల ఉన్నవారు భూమిని కొనుగోలు చేయడం సులభతరం చేశారని విమర్శించారు. జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆయన పరిపాలన అధికారులు వివిధ జిల్లాల్లో వందలాదిమంది పేద రైతులు, చిన్న ఉత్పత్తిదారులపై బుల్డోజర్లను ఉపయోగించి వేధిస్తున్నారని చెప్పారు. వారిని వారి ఇళ్ల నుండి బలవంతంగా తొలగించి, భూమిని గుంజుకుంటున్నారని విమర్శించారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిపై ఆధారపడిన గ్రామాల్లో చిన్న సన్నకారు నివసిస్తున్న రైతులకు, భూ నిర్వాసితులకు నష్టం కలిగించే ఇలాంటి చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆధ్వర్యంలోని ప్రస్తుత పరిపాలన.. నిర్వాసితులను భూ కబ్జాదారులుగా ముద్రవేయడం అన్యాయమే కాకుండా పూర్తిగా తప్పుదారి పట్టించేదని విమర్శించారు. ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలను రైతులు, ప్రజలు సాధారణంగా సహించలేరని, రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని రైతుల భూమి, జీవనోపాధిపై వారి హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎఐకెఎస్ డిమాండ్ చేస్తుందని చెప్పారు. అటవీ హక్కుల చట్టం అమలును నిర్ధారించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా జమ్ము కాశ్మీర్ అంతటా రైతులు నిరసనలు చేస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు కూడా రంగంలోకి దిగాయని పేర్కొన్నారు. ధర్నాలో ఎఐకెఎస్ కోశాధికారి పి కృష్ణ ప్రసాద్, ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు ఇంద్రజిత్ సింగ్, జెకెకెటి జమ్ము ప్రాంతీయ కార్యదర్శి కిషోర్ కుమార్, ఎఐకెఎస్ హర్యానా రాష్ట్ర కార్యదర్శి సుమిత్ దలాల్, జమ్ము కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతులు పాల్గొన్నారు.

మీడియాను అడ్డుకోవాలా?

- అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేం : సుప్రీంకోర్టు
- పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ నివేదికపై మీడియాలో వార్తా కథనాలు రాకుండా ఆదేశాలు జారీచేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అదానీ-హిండెన్‌బర్గ్ కేసుపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది ఎం.ఎల్.శర్మ దాఖలు చేసిన పిటిషన్ సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ముందుకు వచ్చింది. దీనిపై ఆయన స్పందిస్తూ.."పిటిషన్‌లో కోరినట్టుగా ఇంజక్షన్ ఆర్డర్ జారీచేయలేం. అదానీ-హిండెన్‌బర్గ్ కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులు త్వరలో వెలువడతాయి" అని చెప్పారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ స్థాపకుడు నాథన్ అండర్‌సన్‌కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని, దీనిపై సెబీ, భారత ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేయాలని తన పిటిషన్‌లో శర్మ కోరారు. హిండెన్‌బర్గ్ నివేదికలో వెలువడ్డ అక్రమాలపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని మరో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ వేశారు.

మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ భర్త దేవిసింగ్ మృతి

పుణే : భారత మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ భర్త దేవిసింగ్ షెకావత్ శుక్రవారం మృతి చెందారు. కొన్ని రోజుల క్రితం గుండెపోటుకు గురైన 89 ఏళ్ల షెకావత్ ఇక్కడి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. కొన్ని రోజుల క్రితం షెకావత్ ఈ ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులకు సన్నిహితంగా ఉండే వ్యక్తులు తెలిపారు. 'గుండెపోటు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు షెకావత్ మరణించారు' అని పేర్కొన్నారు. తరువాత పుణేలోనే శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రతిభా పాటిల్ - దేవిసింగ్ షెకావత్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

ఉక్రెయిన్‌పై తీర్మానానికి భారత్ దూరం

- మరో 31 దేశాలు కూడా... • అనుకూలం 141, వ్యతిరేకం 7

ఐక్యరాజ్య సమితి: ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాకు వ్యతిరేకంగా ఐరాస జనరల్ అసెంబ్లీలో అమెరికా, ఐరోపా కూటమి ప్రోద్బలంతో తెచ్చిన తీర్మానానికి భారత్, చైనాతో సహా 32 దేశాలు దూరంగా ఉన్నాయి. ఈ తీర్మానానికి అనుకూలంగా 141 దేశాలు ఓటు చేయగా, రష్యాతో సహా ఏడు దేశాలు వ్యతిరేకించాయి. చట్టబద్ధంగా కట్టుబడి ఉండనక్కర్లేని ఈ తీర్మానం ఉక్రెయిన్ నుంచి రష్యా వెంటనే పూర్తిగా, బేషరతుగా తమ దళాలను ఉపసంహరించుకోవాలని కోరుతోంది. ఉక్రెయిన్ ఘర్షణను .' రష్యా దురాక్రమణ' గా అది వర్ణించింది. రష్యా దీనిని తీవ్రంగా ఖండించింది. పశ్చిమ దేశాలు స్పాన్సర్ చేసిన ఈ తీర్మానం ఉక్రెయిన్ ఘర్షణను అంతమొందించేందుకు గల అవకాశాలను దెబ్బతీసేదిగా ఉందని ఐరాసలో రష్యా రాయబారి నెబెంజియన్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ ఘర్షణకు శాంతియుత పరిష్కారం కనుగొనేందుకు సత్వరమే చర్చలు ప్రారంభించాలని చైనా కోరింది. ఇందుకు 12 అంశాలతో కూడిన రాజకీయ రోడ్డుమ్యాప్‌ను అది ప్రతిపాదించింది. ఈ మేరకు చైనా తన విదేశాంగ శాఖ వెబ్‌సైట్‌లో ఒక ప్రకటన ఉంచింది. ఇరు పక్షాలు సహేతుకంగా, సంయమనంతో వ్యవహరించాలని, నేరుగా చర్చలు జరుపుతూ ఈ సమస్యకు ఎంత త్వరగా పరిష్కారం చూపితే అంత మంచిదని పేర్కొంది. 2014లో పశ్చిమ దేశాల మద్దతుతో కీవ్‌లో తిరుగుబాటు వచ్చిన తరువాత దానెట్స్క్, లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లు ఉక్రెయిన్ నుంచి విడిపోయి రష్యాలో చేరాయి. సెప్టెంబరులో రిఫరెండమ్ తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది. అమెరికా తన ప్రపంచాధిపత్యాన్ని కొనసాగించడం కోసం రష్యా చైనాలను లక్ష్యంగా చేసుకుని, వాటిని బలహీనపరచాలని చూస్తోంది. రష్యాను దెబ్బ తీయడం కోసం ఉక్రెయిన్‌ను ఒక ప్రయోగశాలగా అవి చేసుకుని, యుద్ధాన్ని మరింత కాలం సాగదీసేలా పథక రచన చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు రుణ సాయం కింద నగదుకు బదులు ఆయుధాలు ఇస్తూ రష్యాపైకి ఎగదోస్తున్నాయి.

కేంద్ర హోంశాఖ వైఫల్యం వల్లే హింస

- నిజనిర్ధారణ కమిటీ
- ఢిల్లీ హింసాత్మక అల్లర్లకు నేటికి మూడేళ్లు

న్యూఢిల్లీ : నేటికి సరిగ్గా మూడేళ్ల క్రితం చోటుచేసుకున్న ఢిల్లీ అల్లర్లు ఇప్పటికీ మానని గాయాలను మిగిల్చాయి. బిజెపి నాయకుల తీరుతో ఆ అల్లర్లు రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించబడ్డాయి. వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై కేంద్రం మొండి వైఖరిపై అప్పట్లో దేశరాజధానితో పాటు వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ప్రదర్శనలు, ఆందోళనలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈశాన్య ఢిల్లీలో ఈ ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. భౌతిక దాడులు, రాళ్ల విసురుకోవడంతో పాటు.. కొందరు వ్యక్తులు తుపాకులతో రావడం వంటి దృశ్యాలు కనబడ్డాయి. ఈ ఘటనలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, పోలీసుల వైఫల్యాన్ని నిజనిర్ధారణ కమిటీ ఎత్తి చూపింది. అల్లర్లతో ప్రభావితమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడంలో ఆలస్యం చేసిందని, ప్రత్యేక బ్రాంచ్, నిఘా విభాగాల నుంచి వచ్చిన హెచ్చరికలను ఢిల్లీ పోలీసులు లెక్క చేయలేదని వివరించింది. మీడియా కథనాలు, బిజెపి నాయకుల వ్యవహార శైలి వంటి కారణాలతో ఈశాన్య ఢిల్లీ అల్లర్లు మూడు రోజులపాటు కొనసాగి తీవ్ర ఆస్తి, ధన, ప్రాణ నష్టాలను మిగిల్చాయని కమిటీ వెల్లడించింది. 2020 ఫిబ్రవరి అల్లర్లపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకూర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల నిజ నిర్ధారణ కమిటీ దర్యాప్తు జరుపుతున్నది. కేంద్ర హోంశాఖ, ఢిల్లీ పోలీసుల నిర్లక్ష్య వైఖరిని కమిటీ ఎత్తి చూపటంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. అల్లర్లు మొదలయ్యే రోజు ఫిబ్రవరి 23న ఢిల్లీ పోలీసులకు స్పెషల్ బ్రాంచ్, నిఘా యూనిట్ల నుంచి ఆరుసార్లు హెచ్చరికలు వచ్చినా పట్టించుకోలేదని వివరించింది. ఆ తర్వాత రెండు రోజుల వరకూ అల్లర్లు చోటుచేసుకున్న ప్రాంతాలకు అదనపు బలగాలు చేరుకోలేదు. చివరకు ఫిబ్రవరి 26న అదనపు బలగాలను మోహరించడం గమనార్హం. కేంద్ర హోంశాఖ చూపిన ఉదాసీన వైఖరి అల్లర్లు చేసేవారికి ఊతమిచ్చినట్టయిందనీ, వరుసగా మూడు రోజులపాటు హింసను మరింతగా సృష్టించారనీ కమిటీ వివరించింది. ఎఫ్ఐఆర్‌పై కోర్టులో సాక్ష్యాత్తూ ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన చార్జిషీటు.. కమిటీ ఆరోపణలకు బలాన్ని చేకూర్చేలా ఉండటం గమనార్హం. ఈ ఎఫ్ఐఆర్‌లో సామాజిక కార్యకర్తలు, విద్యార్థి నాయకులు ఉమర్ ఖాలీద్, ఖాలీద్ సైఫీ, ఇషత్ జహాన్, గుల్ఫిషా ఫాతిమా, సఫూరా ఝర్గార్, నటాషా నార్వల్, దేవాంగన కలిత, ఇతరులపై ఉపా కింద పేర్లు చేర్చిన విషయం విదితమే. ఢిల్లీ అల్లర్లు చెలరేగిన 23, 24, 25 తేదీల్లో మోహరించిన ఢిల్లీ పోలీసులతో పాటు కేంద్ర బలగాల సిబ్బంది సంఖ్య 1400 మంది లోపే ఉంది. 26న ఆ సంఖ్య 4,200కు పైగా చేరుకుంది. 25న 3,500 అత్యవసర ఫోన్ కాల్స్ రాగా, 26న 1500కు పడిపోయాయి. మొత్తానికి కేంద్ర హోంశాఖ నిర్లక్ష్య వైఖరి, ఢిల్లీ పోలీసుల సహకారం, మీడియా విభజిత కథనాలు, సిఎఎకు వ్యతిరేకంగా దాదాపు రెండు నెలలకు పైగా నిరసనల్లో ఉన్న ముస్లిములకు వ్యతిరేకంగా బిజెపి చేసిన ద్వేషపూరిత ప్రచారం.. ఢిల్లీ అల్లర్లకు కారణమైందని కమిటీ తన దర్యాప్తులో వివరించింది.

ఔరంగాబాద్, ఉస్మానాబాద్ పేర్ల మార్పునకు కేంద్రం ఓకే

ముంబయి: మహారాష్ట్రలోని ఔరంగాబాద్, ఉస్మానాబాద్ నగరాల పేర్ల మార్పునకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీనగర్‌గా, ఉస్మానాబాద్ నగరాన్ని ధారాశివ్‌గా పేర్లు మారుస్తూ గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆమోద ముద్ర వేసింది. ఈ విషయాన్ని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ ట్విటర్‌లో వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ జారీ చేసిన లేఖలను ఆయన షేర్ చేశారు. నగరాల మార్పుపై తమకెలాంటి అభ్యంతరం లేదని కేంద్రం తెలిపింది. ఈ నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిందని పేర్కొన్నారు. ఈ రెండు నగరాలకు పేరు మార్చాలంటూ కొంతకాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలడానికి ముందు ఈ రెండు నగరాల పేర్లను మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే, ఆ తర్వాత బిజెపి సహకారంతో ముఖ్యమంత్రి అయిన ఏక్‌నాథ్ ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దుచేసి.. ఈ నగరాలపేర్ల మార్పుపై తాజాగా నిర్ణయం తీసుకుంది.

రణరంగంగా ఢిల్లీ కార్పొరేషన్ కార్యాలయం

- స్టాండింగ్ కమిటీ ఎన్నిక ప్రక్రియకు బిజెపి అంతరాయం
- ఢీ అంటే ఢీ అన్న ఆప్ సభ్యులు

న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి) కార్యాలయం శుక్రవారం రణరంగంగా మారిం ది. కార్యాలయంలో జరు గుతున్న స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక ఓట్ల లెక్కింపును బిజెపి కౌన్సిలర్లు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, ఆప్ కౌన్సిలర్లు వ్యతిరేకించారు. దీంతో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. ఆప్ కౌన్సిలర్లు, బిజెపి కౌన్సిలర్లు పరస్పరం పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. జట్టు పట్టుకొని ఒకరినొకరు ఈడ్చుకున్నారు. చొక్కాలు చించుకుంటూ తీవ్ర గందరగోళం సృష్టించారు. కమిటీ సభ్యుల ఎన్నికలో అభ్యర్థులు వేసిన ఒక ఓటు చెల్లలేదని మేయర్ ప్రకటించడంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను బిజెపి అడ్డుకుంది. దీంతో, ఘర్షణ ప్రారంభమైంది. చివరికి చెల్లుబాటు కాని ఓటును పరిగణనలోకి తీసుకోకుండానే ఫలితాన్ని వెల్లడిస్తానని మేయర్ ప్రకటించారు. ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేయనున్న స్టాండింగ్ కమిటీకి ఏడుగురు అభ్యర్థులు పోటీ పడ్డారు.

కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలు ప్రారంభం

- అధ్యక్షుడికే సిడబ్ల్యుసి ఎంపిక బాధ్యతలు

రాయ్‌పుర్ : మూడు రోజులపాటు జరిగే కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశాలు శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పార్టీ స్టీరింగ్ కమిటీ శుక్రవారం ఉదయం సమావేశమైంది. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి సభ్యులను పార్టీ అధ్యక్షుడే ఎన్నుకునేలా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కీలక సమావేశానికి పార్టీ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా హాజరు కాకపోవడం విశేషం. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సమావేశమైన కీలకమైన స్టీరింగ్ కమిటీ.. మూడు రోజుల సమావేశాల ఆజెండాకు తొలుత ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ప్రారంభోపన్యాసం చేసిన ఖర్గే సిడబ్ల్యుసి ఎన్నిక నిర్వహించడంపై సభ్యులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు తెలపాలని పార్టీ నేతలకు విజ్ఞప్తి చేశారు. సభ్యులు దీనిపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తం చేసినా, సిడబ్ల్యుసి సభ్యుల ను పార్టీ అధ్యక్షుడు నామినేట్ చేసేలా స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. పార్టీకి చెందిన మాజీ ప్రధానులు, మాజీ రాష్ట్రపతు లకు వర్కింగ్ కమిటీలో చోటు ఉండేలా పార్టీ నిబంధనల్లో సవరణ చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంద న్నారు. చివరిసారిగా 1997లో సిడబ్ల్యుసి ఎన్నికలు జరిగాయి.

అది ప్రభుత్వ విధానపరమైన బాధ్యత

- నెలసరి సెలవుపై పిటిషనర్‌కు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ : నెలసరి సెలవుపై విభిన్నమైన 'కోణాలు' ఉన్నాయని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ఇది జీవ సంబంధమైన ప్రక్రియ అయినప్పటికీ.. తమ యాజమాన్యాలను నిరాశపర్చకుండా మహిళలు పనిచేయవచ్చునని తెలిపింది. నెలసరి సెలవుపై ఒక విధానాన్ని రూపొందించేందుకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖకు విన్నవించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది. విద్యార్థినులకు, కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగినులకు నెలసరి సెలవులు మంజూరు చేయడం కోసం నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ శైలంద్ర మణి త్రిపాఠీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారించింది. 'నెలసరి సెలవులు ఇవ్వాలని యాజమాన్యాలను బలవంతం చేస్తే యాజమాన్యాలు తమ సంస్థల్లో మహిళల నియామకాలను నిరాకరించడానికి ఒక సాధనంగా మార్చుకోవచ్చు' అని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

కొనసాగుతున్న బిహెచ్‌యు నర్సింగ్ విద్యార్థుల సమ్మె

లక్నో : హాస్టల్స్ సదుపాయం, స్టైఫండ్స్, ఇంటర్న్‌షిప్‌లతో పాటు ఇతర డిమాండ్లను నెరవేర్చాలంటూ నర్సింగ్ విద్యార్థులు చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. సకాలంలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ... వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్శిటీ (బిహెచ్‌యు)కి చెందిన నర్సింగ్ విద్యార్థులు ఐదు రోజుల నుంచి సమ్మె చేపడుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా ఆరునెలల ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులకు నెలకు రూ.13 వేల స్టైఫండ్‌ను ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. ఎంఎస్‌సి నర్సింగ్ కోర్సులతో ఇతర కోర్సుల ప్రవేశాల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆందోళన చేపడుతున్న విద్యార్థుల్లో ఒకరి ఆరోగ్యం క్షీణించినప్పటికీ.. యాజమాన్యం పట్టించుకోలేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమ్మె విరమించాలంటూ యాజమాన్యం నోటీసులు పంపిందని ఓ విద్యార్థి మీడియాకు తెలిపారు. 2020 నుంచి పదేపదే నిరసనలు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నర్సింగ్ విద్యార్థులకు ప్రాధాన్యత ప్రాతిపదికన హాస్టల్ వసతి కల్పిస్తామని గతేడాది హామీ ఇచ్చారని.. ఇప్పటికీ హామీని పట్టించుకోలేదని విమర్శించారు. హాస్టళ్లలో రూములన్నీ ఖాళీగా ఉన్నప్పటికీ విద్యార్థులకు కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్య కారణంగా హాస్టల్ వసతి కల్పించలేక పోతున్నామంటూ యాజమాన్యం దాటవేస్తోందని అన్నారు. కొన్నిసార్లు అర్ధరాత్రి వరకు పనిచేస్తున్నామని.. రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మరో విద్యార్థి రాహుల్ తెలిపారు. ఆస్పత్రికి కిలోమీటరు వరిధిలోనే హాస్టల్స్ అందుబాటులో ఉంచాలని నిబంధనలు ఉన్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోలేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించడం లేదని.. దీంతో సిలబస్ పూర్తయినా చాలా సమయం వృథా అవుతోందని చెప్పారు.

ఒపిఎస్ పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జాయింట్ జనరల్ సెక్రటరీ సుకుమార్ పైన్, కోశాధికారి ప్రకాష్ చంద్ర మొహంతి మాట్లాడుతూ డిమాండ్ల నెరవేర్చుకుంటే రాష్ట్రపతికి లక్షలాది మంది ఉపాధ్యాయుల సంతకాలతో కూడిన మెమొరాండం అందజేస్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చేవరకు దేశవ్యాప్త ఆందోళన కొనసాగిస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.టి. శివరాజన్, మోహన్‌దాస్ పండిట్, ఎస్. మయిల్, మహావీర్ సిహాగ్, బినోద్ బిహారీ పాణిగ్రాహి, చారులత మహాపాత్ర, జాతీయ కార్యదర్శి బద్రునిసా, మహ్మద్ అల్లావుద్దీన్, కృష్ణ ప్రసన్న భట్టాచార్య, నాగేంద్ర సింగ్, సాయిబల్ రాయ్, ధర్మేంద్ర సింగ్ ఎ. శంకర్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు యూసఫ్ తరిగామి, జెఎన్ యు ఎస్ యు అధ్యక్షురాలు ఐషీఘోష్ సంఘీభావం తెలిపారు.

ఎపి, తెలంగాణ నాలుగొందల మంది హాజరు

ఎస్‌టిఎఫ్‌ఐ పిలుపు మేరకు పార్లమెంట్ మార్చ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుంచి యుటిఎఫ్ తరపున 400 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎస్ కుసుమకుమారి, రాష్ట్ర కోశాధికారి బీ. గోపి మూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు, డి అపర్ణ, ఎం శ్రీలక్ష్మి, పి హెచ్ పట్టాభి రామయ్య, కె. కమల కుమార్, ఎస్. రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: బసిబసిఇ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బసిబసిఇ హెడ్‌ఎఫ్‌సి టవర్, ఐండేరి -కుర్లా రోడ్, ఐండేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ఫ్లాట్‌నం.ఎ 36, 2వ బ్లాక్, 76-1-4, లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఎపి-533103.

[రూల్ 8(6)కు నిబంధన చూడుము]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, బసిబసి హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏవిధమైనా అధిరంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వబడినది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర.సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు, లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్‌ధర బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	నరేంద్ర పుర (